
# నిరీక్షణ

వారాల కృష్ణమూర్తి



## చీకటి

**చీకటి రాజ్యమేలుతుంది. కళ్ళు పొడుచుకున్నా కనిపించని చీకటి. ఆ చీకట్లోనే నిరీక్షిస్తూ చీకట్లు చీలుస్తూ చూస్తుంది.**

"వచ్చి పడుకోమ్మా! ఆ చీకట్లో ఏం కనిపిస్తుంది. వచ్చేవాడు రావే వస్తాడు. నిన్ను చూసే పోతాడు. అలా చీకట్లోకి చూస్తూ ఎంతసేపని.. వచ్చి పడుకోండి." అంది నిర్మల చాప మీద పరువు వేస్తు.

"నువ్ పడుకోమ్మా! నాకు నిద్దర ఇప్పట్లో రాదు." గడప దగ్గరే నిలబడి అంది.

"ఏమిటో మీ పిచ్చి!" అంటూ పరువు మీద దుప్పటి పరిచి జీరో బల్బు వెలిగించి పెద్ద లైటు తీసేసింది.

ఎదురు చూడ్డం ఆమెకు కొత్త కాదు. చిన్నప్పుడు తండ్రి కోసం ఎదురు చూసేది. పరువంలో బావ కోసం ఎదురు చూపు. పెళ్ళయ్యాక మగని కోసం.. ఇప్పుడు కొడుకు కోసం. జీవిత మంతా ఎదురు చూపే-.

ఎదురు చూడ్డంలో ఆమెకు విసుగులేదు. చీకట్లో ఆమె కళ్ళు తారాడ్డం నేర్చుకుని అర్థ శతాబ్దం దాటింది. అలికిడైతే చాలు చెవులు కళ్ళయ్యేవి. ఆమె కళ్ళు చెవులే కాదు. నిలువెల్లా కమలై ఎదురుచూడ్డం నేర్చుకుంది.

"రాజ్యం ఇలా నా కోసం
ఎదురు చూడకు.
వేళకు తిని పడుకో..."

భర్త మాటలు ఇప్పటికీ చెవుల్లో మారు మోగు తూవే వున్నాయి. తను అతని కోసం ఎదురు చూస్తే అతను తనెదురు చూస్తుందనే కలతతో ఏ చీకటి చాటునో వచ్చి వాలేవాడు.

"ఒసే రాజ్యం. బావను
నువ్వే కట్టి పడేయాలి.
వాడు తిరుగుళ్ళు
మాని బుద్ధిగా

సంసారం చేసుకునేలా చేస్తావనే నిన్ను కావురానికి తీసుకువచ్చింది." అన్న అత్తమాటలు విని సిగ్గుతో తల వంచుకుంటే–" ఇదో కోడలా! వాడు నాకు ఒక్కగా నొక్క కొడుకు. వాడు ఏదో చదివి ఉద్ధరిస్తాడనుకుంటే ఇలా దేశాలు పట్టుక తిరుగు తున్నాడు. నువ్వంటే వాడికి ప్రాణం. వాడిని నీ కొంగువ కట్టిపడై. ఇంట కట్టి పడై" అన్నప్పుడు తల వంచుకునే తలాడించింది.

"గంగిరెద్దులా తలాడించడం కాదు." అంటూ అత్త బుగ్గ నొక్కింది.

ఆ రాత్రి బావ కోసం ఎదురు చూసి..చూసి ఎప్పుడు నిద్రపోయిందో తనకే తెలీదు. మంచి నిద్రలో కంచు గ్లాసు కింద పడ్డ చప్పుడులో మెలుకువ వచ్చి చూసింది. ప్రమిదలో మిణుకు మిణుకు మంటున్న ఆముద దూపం వెలుగులో కనిపించాడు.

"ఇంత రాత్రి దాక ఏం పనులు బావ!" అంది లేస్తు

"ఉష్. అరవకు నాన్న లేస్తాడు." అన్నాధు రహస్యంగా.

"నేనే చెబుతాను మామకు" అంది తను.

"ఏమని?"

"అర్థరాత్రి దాక ఇంటికి రాలేదని...ఎక్కడికె ళ్ళావ్?

"నిజం చెప్పనా!

"చెప్ప"

"సమావేశం వుంటే..."

"ఏం సమావేశాలు బావా... ఎవరికీ పట్టంది...నీ ఒక్కడికే. ఎందుకు? అత్తని మామని నన్ను ఇలా ఇబ్బంది పెట్టడం దేనికి?

"రాజ్యం... మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నావా... అమ్మ నాన్న అంటే గౌరవం లేక కాదు... నువ్వంటే నాకు ప్రాణం. మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మిమ్మల్నే కాదు పరాధీనులైన ఈ దేశం జనులందరినీ ప్రేమి స్తున్నాను. ఈ దేశాన్ని ప్రేమిస్తున్నాను. నా వాళ్ళకు స్వేచ్ఛ కావాలని నా ఆశ. ఆ ఆశ కోసం సమా వేశాలు. ఏ ఒక్కరి ప్రేమకో... ఇద్దరి ప్రేమకో కట్టుబడి దేశాన్ని ప్రేమించకుండా వుండ లేను. అది నా బలహీనత అనుకో... ఆవేదననుకో.. ఆవేశమనుకో..." అతని స్వరం జీర పోయింది. అలాగే భారంగా నులక మంచం మీద కూర్చు న్నాడు.

లైటు వేసింది. లైటు వెలుగులో నలుగురు పోలీసులు. ఇద్దరి చేతిలో స్టెన్ గన్‌లు. మిగిలిన ఇద్దరి దగ్గర లాఠీలు.

"ఎవలు మీరు?"

"నేను ఇక్కడ అంగన్ వాడి టీచర్‌ను. పేరు నిర్మల."

"కొత్తగా వచ్చినారా.. ఇంట్లో మగాల్లు లేరా... నీకు పెల్లయిందా!"

"అనవసర ప్రశ్నలు వెయ్యక మీరెందుకొచ్చారో చెప్పండి!" అడిగింది నిర్మల.

"మీరెందుకు తలుపులు తీసి వున్నారో చెప్పండి. ఎవరి కోసం. ఈ ముసల్ది నువ్వు కలిసి చేస్తున్న వ్యాపారం... అదే యవ్వారం ఏంది?" నిర్మల భుజం మీద చెయ్యి వేసి అసభ్యంగా అసహ్యంగా అన్నాడు.

నిర్మల చివాలున పక్కకు జరిగి "ఇప్పుడే జనాన్ని పిలచి మీరు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని చెబుతాం– పిన్ని గారూ... కమలమ్మక్కా ఓ సారి ఇలా రండి.." అంటూ బిగ్గరగా అరిచింది నిర్మల.

"అరవకు... నోరు తెరిస్తే కాల్చి పారేస్తాం. మీరు అల్లకు సాయంగున్నారని కాల్చి పారేసినాం అని చెప్తాం. మా సంగతి మీకు తెలవదు. మాకు ఇనఫ ర్మేసన్ వచ్చింది...చలో..ఇల్లు సోదా చెయ్యాలి..." అంటూ లోనికి జొరబడి ఇల్లంతా చూసి అన్నం కుండను పగలగొట్టి పప్పు కుండను దొర్లించి నీళ్ళ కడవకు చిల్లు పెట్టి లాఠీల దాహం తీర్చుకుని బైటకొచ్చారు.

"తలుపు మూసుకుని పడుకోండి. లేదంటే కంపెనీలని..."

"షటప్..." అంది నిర్మల అసహనంగా.

"లంజ నిన్నీడనే... .." సభ్య సమాజం వినలేని మాట.

"బాబూ!" దీనంగా చేతులు జోడించింది రాజ్యం.

"సార్ రండి. ఆల్లతో ఏంది" అన్నాడొకడు.

"పోలీసులంటే ఎందనుకున్నావ్? ఏం జేసినా అడిగేటోల్లుండరు." గర్జించినట్టు చెప్పాడు.

నలుగురూ విజయ గర్వంగా కదిలారు. నిర్మల తలుపులు వేసింది. రాజ్యం నిర్మలను కౌగలించు కుని కంట తడి పెట్టింది.

"అదేమిటమ్మా నువ్ ఏడుస్తున్నావా!" అంటూ ఓదార్పుగా పరుపు దగ్గరకు తీసుకొచ్చి పడుకో బెట్టింది.

"నిర్మలా వాళ్ళ చేష్టలకు నీకు బాధ కలగ లేదూ..." విస్మయంగా అడిగింది.

"విత్తనం ఒకటేసి కాయ మరొకటొచ్చిందని బాధపడ్డంలో అర్థం లేదమ్మా. ఈ సమాజ లక్షణం అది. వీళ్లు ఆ కుళ్ళు సమాజానికి కాపలా దారులు. చదువుకున్న దాన్నని జడిసి తిట్లతో వదిలారు. లేదంటే అన్నంత పని చేసే వాళ్ళు. ఎందరు బలై పోవడం లేదు." అంటూ అటు తిరిగి పడుకుంది.

"ఇవన్నీ భరిస్తూ ఒంటరిగా నువ్విలా...!"

"తప్పదమ్మా! నాలాంటి వాళ్ళ బతుకులు బాగు పడాలంటే నీ కొడుకు లాంటి వాళ్లు కావాల్సిందే. ఒంటరి తనమా... . కు తోడు నా ఆశయం... ఆపైన నువ్వు." అన్న నిర్మల స్వరంలోని పట్టుదల చూసి 'అందుకే వాడికి చేరువయింది.' అను కుంది.

లైట్ వెలుతురు విరజిమ్ముతున్నా రాజ్యానికంతా చీకటి గానే వుంది. అన్నీ కనబడుతున్నా దృష్టి మందగించింది. కళ్ళు మూతలు పడకుండానే చీకట్లు కమ్మాయి.

ఆ రోజు

పోలీసులు ఆయన్ని వెతుక్కుంటూ వచ్చారు. మామ గారు కాలం చేశాక ఇంటికి మగ దిక్కు కరువయింది. తలుపు చప్పుడు విని అర్థ రాత్రి ఎవరై వుంటారా అన్న అనుమానం, భయంతో "ఎవరు?" అంది అత్త.

"పోలీస్"

పిల్లలు లేస్తారేమో అని చూసింది. మంచి నిద్రలో వున్నారు.

"పోలీస్ ఓపన్ ది డోర్!"

"తలుపు తెరవమ్మా... పోలీసు దొర వచ్చాడు."

"ఇంట్లో మగ వాళ్ళు లేరు." అంది అత్త.

## పుస్తకావిష్కరణ సభ

కవి
కొంత దూరం నడిచి వచ్చాక
చౌరస్తా చేరుకుని
ఇంత కాలం దారెంట రాల్చిన
అనుభవాల కన్నీటి మూటలను విప్పుకోవడం
రస హృదయ ప్రేక్షక,కవుల
కవితాభిమానుల చప్పట్ల గ్రాసులో
తనను తాను తూచుకోవటం!
తన ఎదను తనే విలువునా చీల్చి
తెలుపెక్కిన హృదయాన్ని
పుస్తక ర్యాకులపై ఆరేసుకోవడం
తనకి లోకానికి ఎన్నటికీ
తెగని తగవుని
అందరిలో రచ్చజేసుకోవడం
తల పండని కవులు చేసే
ఆశీః ప్రశంసలతో
ఆకాశం పై పాదమూనటం
పుటకీ పుటకీ మధ్య
పుటం పెట్టిన బంగారమై మెరిసి పోవడం
ఎదిగి పూచిన ఎదతో
నింగికి నేలకి మధ్యనున్న
ఖాళీ పూరించ యత్నించడం
పుస్తకావిష్కరణ సభంటే
కవి నలుగిరిలో కరిగి
అక్షరమై ఘనీభవించి
నలు దిక్కుల వెలుగై
కరిగి ప్రవహించడం
వెల్లువై వ్యాపించడం!

కోట్ల వెంకటేశ్వర రెడ్డి

కాస్సేపటి తరువాత పొరుగింటి అతన్ని వెంట తీసుకు వచ్చి తలుపు తెరవ మన్నారు. అతని సమక్షంలో తలుపు తెరిచాక ఆయన గురించి వాకబు చేశారు. తెలీదంటే–ఇల్లు సోదా చేస్తామన్నారు." ఆడ వాళ్ళున్న ఇల్లు సోదా చేస్తారా!" అని అత్త అభ్యంతరం చెప్పగానే ఏమనుకున్నారో ఎమో "సారీ..!" అంటూ వెళ్ళి పోయారు.

అత్త ఒళ్ళో తల పెట్టుకుని బావురుమని ఏడ్చింది. వచ్చే ఏడుపును కడుపవలోనే దాచుకుని అత్త ఓదార్చు.

తరువాత నెల రోజులకు వచ్చి" ఇంత బేలవైతే ఎలా నలుగురు బిడ్డల తల్లి వయ్యావు!" అంటూ ధైర్యం చెప్పాడు.

తను మళ్ళీ ఏడ్చింది.

"స్వరాజ్యం..." అంటూ అనునయంగా వీపు నిమిరాడు.

పెళ్ళయ్యాక "రాజ్యం... నాక్కావాల్సింది స్వరాజ్యం.. అది మరవకుండా నీ పేరుకు జత చేసి జపిస్తాను" అంటూ రాజ్యాన్ని స్వరాజ్యంగా మార్చాడు.

పోలీసులు రావడం. ఆయన్ను పట్టుక పోవడం. జైల్లో పెట్టడం...విడుదలవడం.. మొదట్లో భయపడ్డా స్వరాజ్యానికి తరువాత అలవాటయింది. కాకుంటే జైల్లో వున్నప్పుడు నీరసించిన భర్తను చూసి చాటుగా కళ్ళు తుడుచుకునేది. ఆస్తి తరిగి పోయినా– జైలు జీవితంలో ఆరోగ్యం తరిగి పోయినా 'స్వరాజ్యం...స్వరాజ్యం! నా జన్మ హక్కు' అంటూ అన్నీ మరిచి పోతాడు.

అందరి కష్టాలు ఆయనవే

దేశం బాధ తన బాధ

అతనికి వ్యక్తిగత జీవితం లేదు

అందుకే ఆమెకు అతను దేవుడు.

తెల్లదొరలపై తిరుగుబాటు సభలు – సమావేశాలు జన సమీకరణ లాఠీ దెబ్బలు జైలు కెళ్ళడం ఆయన జీవితంలో భాగాలు.

ఆయన కలలు పండాయి.

స్వరాజ్యం వచ్చింది.

స్వరాజ్యం వచ్చిందంటే ఆయనకన్నా ఎక్కువ సంబరపడింది రాజ్యం. నాయకుడిగా ఆయనకు ఎనలేని పేరు స్వరాజ్యాని అనుకొని గౌరవం లభించాయి. ఆయన సుజల నయనాల్లో జండా మూడురంగులు మెరిశాయి. హృదయంలో శోకాన్ని అశోకచక్రం తరిమేసింది.

జండా పండగ ఇంట్లో పెద్దపండగ. ఆ రోజు ఊరంతా వచ్చుని పందిళ్ళు పందిళ్ళ నిండా రంగు రంగు కాగితాల తోరణాలు వీధులంటూ జండా పాటలే.

రాజ్యం కలలూ పండాయి. తమ కుటుంబానికే స్వాతంత్ర్యం వచ్చినట్టు మురిసిపోయింది. తరిగి పోయిన వయసు తిరిగొచ్చి సందడి చేసింది.

స్వరాజ్యం కడుపు పండింది.

'అమ్మా!'

ఆ పిలుపు కోసమే ఎదురుచూపు

'వస్తున్నా!' అంటూ లేచి తలుపు తీసింది. ఆ చప్పుడుకు నిర్మల లేచింది.

'ఇదేనా రావడం!'

'ఆ... లైట్లు వేసే పడుకున్నారేం! అంటూ తలుపు మూసి' ఒక్క సారికే పలికేదానిని... బాగ నిద్రలో వున్నావా అమ్మా... నిర్మలా నువ్వా అంతేనా... అన్నాడు.

'ఎలా వున్నావునాన్నా!' కళ్ళల్లోని జీవాన్నంలూ కొడుకుని చూడ్డానికే వినియోగిస్తూ అడిగింది.

'నాకేమమ్మా!' అంటూ వంగి తల్లి పాదాలకు నమస్కరించాడు. కొడుకుని లేవదీసి ఆప్యాయంగా హత్తుకుంది.


'అమ్మా!' అన్నాడు బాధగ

'ఏం నాన్నా' కలవరపడింది తల్లి మనసు.

'ఏం లేదమ్మా చకటిలో కట్టమీద నడచి వస్తుంటే జారిపడ్డా అక్కడ నాగజముకు పొద... ఆముళ్ళల్లో...!'

అప్పుడు చూసింది చెక్కుకు పోయిన మోచేతుల్ని... మట్టి కొట్టుకపోయిన తలని.. షర్టుకు ఇంకా వీడని సన్నని ముళ్ళని.

గొప్పగా బతుకుతాడనుకున్న బిడ్డ జీవితం ఇలా అడవి పాలయిందా అని కంట నీరు పెట్టుకుంది తల్లి కొడుకు భుజాన వాలి.




'అదేమిటమ్మా చిన్నపిల్లలా!' అన్నాడు తల్లిని చిన్నపిల్లలా ఓదారుస్తు.

'ఎన్నాళ్ళురా ఇలా!'

'భారతమ్మకు స్వరాజ్యం వచ్చేదాక' తల నిమురుతూ చెవిలో మంత్రోపదేశంలా అన్నాడు.

వాడెప్పుడూ అంతే వాళ్ళనాన్న రాజ్యాన్ని స్వరాజ్యం చేస్తే వాడు అమ్మని భారతమ్మని చేశాడు. ఆ తండ్రికి తగ్గ కొడుకు. వాళ్ళనాన్న కన్నా రెండడుగులు ముందుకు పోయాడు.

ఈ స్వరాజ్యం స్వరాజ్యం కాదంటాడు. అసలు స్వరాజ్యం ఎవరి కొచ్చింది? స్వరాజ్యాన్ని ప్రజాస్వామ్య ముసుగులో కట్టి పడేశారు. స్వాతంత్ర్యం వచ్చింది సామాన్యులను దోచుకోవడానికే అనిపిస్తుంది.

'లంచమిచ్చి ఉద్యోగంలో చేరేవాడు లంచం ఆశించడా! పది రూపాయలకు ఓటు కొనుక్కునేవాడు పదిలక్షలకు తన ఓటు వేస్తాడు. పది లక్షలకు ఓటు కొనుక్కునేవాడు పది కోట్లతో వంద కోట్లతో దేశాన్ని అమ్మేస్తాడు. లేదా తాకట్టుపెడతాడు.


ఈ స్వాతంత్ర్యం ఓ కుట్ర – ఈ ప్రజాస్వామ్యం ఇంకా పెద్దకుట్ర ఈ రాజ్యాంగం ఇంకా పెద్దకుట్ర. ఇదేవీ గత అర్ధశతాబ్దంగా సామాన్యుడి బతుకు బాగు చెయ్యకపోగా మరింత దిగజార్చాయి.

అందుకే ఈ సమాజాన్ని అంటూ ఒళ్ళు మరుస్తాడు. ఆ ఆదేశం.. ఆ ఆవేదన చూసినప్పుడు మళ్ళీ ఆయనే వుట్టాడనిపిస్తుంది. బ్రతుకులో ఆశయానికి కట్టుబడ్డాడు. స్వాతంత్ర్య సమరయోధుడిగా గుర్తించి ఇచ్చిన అయిదెకరాలు ససేమిరా వద్దన్నాడు.

పెద్దాడు 'పిల్లకాకి తెలుసు' అని అయిదెకరాలు అందుకున్నాడు. రెండోవాడు తండ్రిపేరు చెప్పకుని రాజకీయాల్లో దిగాడు. మూడోవాడు లంచాలు పోసి పర్మిట్ తెచ్చుకుని ఫ్యాక్టరీ నడుపుతున్నాడు. నాలుగోవాడు పెద్ద వాళ్ళ పలుకుబడితో బ్యాంక్ లోను తీసుకొని బిజినెస్ చేస్తున్నాడు. నలుగురి ముద్దుల తమ్ముడుగా కాలేజిలో చేరినవాడు పుస్తకాలేకాదు సమాజాన్ని చదివాడు. సమాజంలోని అవక తవకల్ని చూసి కలత చెందాడు. తండ్రి సంపాదించిన స్వరాజ్యం ఇలా తగలడ్డానికి కారణం అవగాహన లేని స్వతంత్ర్య సముపార్జనే అనిపించింది. ఎందరో స్వాతంత్ర్యం కోసం పోరాడారు. స్వాతంత్ర్యం సాధించాక వాళ్ళకు ఏంచెయ్యాలో పాలుపోలేదు. అప్పట్లో వాళ్ళకు కావలసింది స్వాతంత్ర్యం. రాదనుకుంది వచ్చింది. వచ్చాక ఏంజెయ్యాలో తెలిక కొందరు అలసటలో మరికొందరు. స్వాతంత్ర్యం తెచ్చాం ఇహ మీ ఇష్టం అని కొందరు చేతులు పైకెత్తేశారు. అణా కానీగాళ్ళు అదే అదునుగా రాజకీయాల్లోకి దిగి రంగులు పూసుకుని నాయకులయ్యారు. వాళ్ళకు స్వాతంత్ర్యం రుచి తెలిసింది. అంతే దాన్ని సొంతం చేసుకుని విచ్చలవిడిగా రాజకీయ రంకుతనంతో రాజ్యమేలుతున్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరిష్టమొచ్చినట్టు – ఎవడికి చేతనైనట్టు వాడు దోచుకోవడం నేర్చుకున్నారు. అటు నాయకులు ఇటు

## రామరాజ్యం

స్వాతంత్ర్యం వచ్చింది
పరిపాలన తొలగింది
అధికారం మన చేజిక్కింది
కానీ, స్త్రీలకేమి ఒరిగింది?
'అర్ధరాత్రి ఆడది ఒంటరిగా
ప్రయాణించగలిగినపుడే
మనకొచ్చినట్టు అసలైన స్వాతంత్ర్యం'
అన్నది గాంధీజీ అభిప్రాయం
కానీ, అర్ధరాత్రికాదుకదా
మిట్టమధ్యాహ్నం కూడా
స్త్రీ ఒంటరిగా వెళ్ళలేకపోతున్నది
ఇదా మరి స్వాతంత్ర్యం?
ఎక్కడొచ్చినట్టు మనకు స్వాతంత్ర్యం?
దీనికన్నా పరపాలనే కదా నయం?
ఎన్నాళ్ళులే ఈ కష్టాలు?
ఎన్నాళ్ళులే ఈ బాధలు?
తెల్లదొరల్ని వెళ్ళగొడితే
స్వాతంత్ర్యం సంపాదిస్తే
మన కష్టాలు గట్టెక్కినట్టే
మంచి దినాలు మనకొచ్చినట్టే



అన్న ఆశైనా అప్పడుండేది
దానితోనే ప్రజలన్ని బాధలు మరిచేది
వస్తే మంచి రోజులకై ఎదుర చూసేది
ఆశేకదా మనిషికి ఆనందం
కానీ, ఏం లాభం
స్వాతంత్ర్యం వచ్చింది
ఆ ఆనందాన్ని కూడా మిగలకుండా చేసింది
స్వాతంత్ర్యం వచ్చి కూడా
ఐదు దశాబ్దాలు అవుతోంది
కానీ, ఫలితాలు పరిశీలిస్తే
పరిస్థితులు వీక్షిస్తే
ఎక్కడేసిన గొంగళి అక్కడే వుంది.
ఇదా మరి స్వాతంత్ర్యం?
అసలైన స్వాతంత్ర్యం తీసుకువద్దాం
ఆరోజు త్వరలోనే వస్తుందని ఆశిద్దాం
అర్ధరాత్రయినా హాయిగా నడువిద్దాం
గాంధీజీ కలల్ని నిజం చేద్దాం
రావణుడిలాంటి నాయకుల్ని గద్దెదించుదాం
రామరాజ్యాన్ని తెచ్చుకుందాం.

—బి.కె.అనితాసాగర్ చీరాల

అధికారులు సామాన్యుడిని పీక్కు తింటున్నారు.

ఇది వాడి ధోరణి. వాడి వివరీత ధోరణికి కొంత భయపడినా – వాడు అంటున్న దాంట్లో నిజముందనిపించింది. లేకుంటే కళ్ళముందు అరణాల కూలి రాజకీయాల్లో అరవైకోట్లు ఎలా సంపాదించగలడు అని అడిగారా ఎవరన్నా. బతక లేని బడి పంతులు రాజకీయ పాఠాలు వల్లించి పది తరాలకు తిని కూర్చున్నా తరగని ఆస్తిని ఎలా పోగు చేశాడని అడిగారా!

ఒక దొంగ... ఒక రౌడీ... ఒక ఖూనీ కోరు వెధవలు రాజకీయాల్లోకి ప్రవేశించి నాయకులుగా చలామని అవుతుంటే ఎవరు మాత్రం ఏం చేస్తున్నారు.

ఒక బాధ్యతగల మంత్రి తన అనుచరులతో పబ్లిక్‌గా చీట్ చేస్తూ పోలీసులు కోర్టులు దిగిపొమ్మన్నా నేను పదవిని వదల్ను అని మొండిచేస్తుంటే ఏం చేస్తున్నారంటూ

ఎవరూ ఏమి అనరు

ఎందుకు?

ఎవరి స్వార్థం వాళ్ళది.

ఒక వేళ ఇదన్యాయం అని ఎవడన్నా అరిస్తే వాడిని చంపేస్తారు.

అది ప్రజాస్వామ్యం.

ఇదీ ప్రజాస్వామ్యంలో మన స్వాతంత్ర్యం. ఇదో విషవలయం. రోజూ ఈ విష వాయువులు పీలుస్తూ చస్తూ బతుకుతాంగాని నరి చెయ్యం.

ఇలా ఎన్ని ప్రశ్నలో...

వాడి ప్రశ్నలకు జవాబులు లేవు. వాడి బాధలో నిజాయితీ వుంది. వాడి మాటలో నిజాయితీ వుంది. వాడి చేతలో నిజాయితీ వుంది.

అందుకే పెద్దవాళ్ళు నలుగురూ తన్ని వువ్వుల్లో పెట్టి చూసుకుంటామన్నా – చిన్నవాడి ధోరణి గిట్టక ఇల్లొదని పొమ్మంటే... వాడితోపాటు తనూ వచ్చింది.

ఎవరేమన్నా తనెంచుకున్న మార్గం ఒక్కటే–

వాడు మగని ఆశకోసం

నేడు తనయుని ఆశయం కోసం

ఆ ఆశ ఈ ఆశయం రెండూ నిస్వార్థమైనవి.

వాళ్ళ పరుగు వాళ్ళకోసం కాదు.

వాళ్ళ జీవితం వాళ్ళకోసం కాదు.

అందుకే వాళ్ళ కోసం తన పరుగు.

'ఏంటమ్మా! లావుండి పోయావు అలసిపోయావా!'

'అలుపా... కాదువాన్నా.'

'నిర్మలా ఎలావున్నావు? ఇబ్బంది లేదుకదా!'

'లేదన్నా!'

షర్టు విప్పి విదిలించాడు. షర్టు కంటుకున్న దుమ్ము మునరిన మబ్బులా కాస్సేపు గాలిలో తేలి గాలిలో కలిసిపోయింది. వీపు చీరుకు పోయింది. అది చూసి తల్లిగుండె చెరువయింది.

'మందేమన్నా...' నిర్మలను అడిగింది.

లేదన్నట్టు నిట్టూర్చి లోనికెళ్ళింది నిర్మల. రెండు నిమిషాల తరువాత నీళ్ళలో తడిపిన అటుకులు ఒక ఆవకాయ ముక్క అందించింది.

'అన్నంతిన్నావా నాన్నా!'

నవ్వాడు. ఆ నవ్వు వెనక ఎంత గంభీరత. ఎంత వెదికినా అసలు సంగతి పసిగట్టనివ్వని ముఖం. హృదయంలోని బాధని మొఖాన రానుకోడు.

'ఇబ్బంది పడుతూ... నాకోసం ఎదురు చూస్తూ నిన్నక్కడ వుండ లేవమ్మా అన్నల దగ్గరకు వెళ్ళమ్మా... ఎన్నాళ్ళిలా..' ఆ స్వరం మూగబోయింది క్షణంపాటు. 'అమ్మా ఇంక తరచూ కలవలేను – గాలింపు ఎక్కువయింది. నామాట విని..'

'ఎన్నాళ్ళయినా ఎదురు చూస్తానయ్యా! ఎన్నేళ్ళయినా ఎదురు చూస్తాను. నాక్కావలసింది అలు పెరుగని ఆత్మీయతలుకాదు. ఆత్మ సంతృప్తి నువ్ నమ్మినదానికి నువ్ కట్టుబడ్డావే – నేను నమ్మిన దానికి నన్ను కట్టుబడనీ. ..'

అటుకులు తిని నీళ్ళు తాగాడు.

'అమ్మా మరి నేవస్తా!' అంటూ లేచాడు. నిర్మలనైపు చూస్తూ 'అమ్మా జాగ్రత్త!' అన్నాడు.

'అలాగే!' అంది నిర్మల.

'అమ్మా జాగ్రత్త...'

ఆ తల్లి గుండె ఆపలేదు. ఆమెకు తెలుసు అతనెందుకు వెళ్తున్నాడో–

ఆమెకు తెలుసు అతనిప్పట్లో రాడని.

అయినా ఆమె కొడుకుని కాస్సేపాగమని కూడ అడగలేదు. అతను వెళ్ళినవైపే చూస్తుండిపోయింది. అతను చీకట్లో కలసి పోయాడు.

'అమ్మా పడుకుందాం!' అంది నిర్మల.

'నువ్వెళ్ళమ్మా... నాకు నిద్రరాదు.' అంటూ అక్కడే తలుపు దగ్గర నిలబడింది.

నిర్మల లైటు ఆర్పి పడుకుంది.

చీకట్లో చూపుకేమీ అందడం లేదు. ఆకాశంలో చుక్కలు మరింతగా మెరిసి పోతున్నాయి. నల్లని ఆకాశ తోటలో విరిసిన మల్లెల్లా చుక్కలు. దూరంగా కుక్క ఒకటి కుయ్యోమని ఆదేపనిగా ఏడుస్తుంది. కీచురాళ్ళ శబ్దం... తీతువు పిట్ట కూతలు వాతావరణం ఆలోచనల్లా భయంగానూ అస్తవ్యస్తంగానూ వుంది.

ఆరోజు నిరీక్షణే

ఈ రోజు నిరీక్షణే–

ఆరోజుకి ఈ రోజుకి తేడా లేదు.

అందుకే నిరీక్షణ.

ఆ నిరీక్షణలో అలుపు లేదు.

బతుకంతా నిరీక్షణే

మసి బూసిన మారేడుకాయ స్వాతంత్ర్యం.

రాజ్యం... స్వరాజ్యం... భారతమ్మ ఇంకా నిరీక్షిస్తూనే వుంది.

తెగించి నడుం బిగించే కొడుక్కోసం

ఎందాక ఈ నిరీక్షణ?

నూతన స్వాతంత్ర్య పోరాటం దాక.

■